
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 4 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



## కన్నుల పండువగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ...!



హాలియా,ఏప్రిల్3(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం వేదమంత్రోత్సవాల మధ్య కన్నుల పండువగా జరిగింది.గురువారం అనుముల గ్రామంలో శ్రీ సీతారామస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున రామాలయంలో పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సీఎల్పీ నేత కుందూరు

వివరాలు 4లో..



రెండు రోజులుగా చెరువులో అక్రమ తవ్వకాలు

తరలిపోయిన సుమారు 300 ట్రిప్పుల మట్టి

మండల వ్యాప్తంగా కొన్నేళ్లుగా ఇదే తంతు

అటువైపు కన్నీటి చూడని కార్యదర్శి పట్టించుకోని అధికారులు

### చెరువు మట్టినీ ప్రజల నోట్లో కొట్టి...
# కోట్లు ఘడిస్తున్న ఇటుక బట్టీలు

*తుంగతుర్తి, ఏప్రిల్ 3, (ప్రజా జ్యోతి):* రాజకీయ నాయకుల ప్రోత్బలం.. మామూలుగా అలవాటు పడిన అధికారులు అలసత్వం పర్యవేక్షణ లోపం కారణంగా లక్షలాది రూపాయల విలువ చేసే చెరువు మట్టి అక్రమంగా ఇటుక బట్టీలకు చేరుతుంది. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మట్టి మాఫియా బరితెగించింది. ఏకంగా ఇటుక బట్టీల తయారీ కోసం ఆంధ్ర ప్రాంతానికి చెందిన వ్యక్తి కొంతమంది రాజకీయ నాయకుల సహకారంతో రాత్రికి రాత్రే గుట్టు చప్పుడు కాకుండా ట్రాక్టర్లలో గ్రామంలోని ఊర చెరువు నుండి పెద్ద ఎత్తున మట్టిని తరలించాడు. నిబంధనల ప్రకారం మట్టిని తరలించాలంటే మత్స్యశాఖతో పాటు గనుల శాఖ రెవెన్యూ శాఖల అనుమతి తీసుకోవడంతో పాటు పన్ను చెల్లించి మట్టిని తరలించాలి. ఇవేమీ లేకుండా ఇటుక బట్టీలు తయారు చేసే వ్యక్తి కొందరి జేబులు నింపి వారి నోరును నొక్కి వేస్తున్నాడు. రాత్రి సమయంలో ఏదేచ్ఛగా దాదాపుగా 300 పైగా ట్రాక్టర్లతో నల్లమట్టిని ఇటుక బట్టీల తయారీ కోసం వినియోగిస్తుండడంతో గ్రామంలో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ట్రాక్టర్ మట్టి సుమారు రూ.1000 నుండి రూ 2 వేల ధర పలుకుతుంది. ఈ లెక్కన రెండు రోజుల్లో సుమారు 3 నుండి 4 లక్షల విలువైన

వివరాలు 5లో..



## ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- 16లక్షల రూపాయల విలువచేసే 42 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ
- ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

వివరాలు 5లో..



## నాణ్యమైన ధాన్యం తరలించి మద్దతు ధర పొందాలి

**- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి**

నిడమనూరు,ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):నాణ్యమైన ధాన్యం తరలించి మద్దతు ధర పొందాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు.ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు.గురువారం నిడమనూరు మండలంలోని ఊట్కూరు,మారుపాక గ్రామాల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే

వివరాలు 2లో..



## ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



**ఆత్మకూర్ ఎం ఏప్రిల్ 3( ప్రజా జ్యోతి)** తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను ఆత్మకూరు మండల కేంద్రంలోని సరస్వతి విద్యాలయంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు కొమురయ్య అని కీర్తించాడు పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు... ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పంజాల నరసయ్య వైస్ ప్రిన్సిపల్ ఐలయ్య ఉపాధ్యాయులు యాసిన్ లలిత సంతోష మహేశ్వరి సంధ్య మాధవి శైలజ కృష్ణవేణి గంగ ఉపేంద్ర లక్ష్మి మానస తదితరులు పాల్గొన్నారు

## ఉచిత పాలిటెక్నిక్ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలి


**అడ్మిషన్ లను ప్రారంభించిన ఆస్క్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు**

**పదవ తరగతి పరీక్షలు రాసిన ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవచ్చు**



**కోదాడ టౌన్, ఏప్రిల్ 3 ( ప్రజా జ్యోతి):** కోదాడ,అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత పాలిటెక్నిక్ టిఎస్ఆర్ జెసి కోచింగ్ సెంటర్ ను 10 పరీక్షలు రాసిన ప్రతి ఒక్క విద్యార్థినీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోర్సు కోఆర్డినేటర్ గంధం బుచ్చారావు అన్నారు.గురువారం స్థానిక ఎమ్మెస్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఆస్క్ ఉచిత కోచింగ్ అడ్మిషన్ల కార్యక్రమాన్ని ఆయన పరిశీలించి విద్యార్థిని తల్లిదండ్రులకు అడ్మిషన్ ను అందించారు.అనంతర ం ఆయన మాట్లాడుతూ కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాల విద్యార్థులు ఈ కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.క్లాసులు ఈనెల 5వ తారీఖు నుండి ప్రారంభించడం జరుగుతున్నది కావున విద్యార్థులు త్వరగా వారి యొక్క అడ్మిషన్లను ఎమ్మెస్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటర్ వద్దకు వచ్చి అప్లికేషన్ నింపి అడ్మిషన్ పొందాలని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో కోర్సు ఇన్స్ట్రక్షన్ మీసాల రవి,మాతంగి సురేష్,విద్యార్థిని తల్లిదండ్రులు రామారావు పాల్గొన్నారు.

## ప్రజా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమం



**చిట్యాల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)** సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రజా సంఘాల లో విరివిగా చేరాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ కోరారు.చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గురువారం నాడు రైతు, మహిళా, యువజన, వ్యవసాయ కార్మిక సంఘం, వృత్తి సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరశిస్తూ జరిపే ఆందోళన, పోరాటాల కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా,మండల కమిటీసభ్యులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,బెలిజ మల్లయ్య,మర్రి లక్ష్మి, యాదయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం తరలించి మద్దతు ధర పొందాలి

**- నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి**







**నిడమనూరు,ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి):**నాణ్యమైన ధాన్యం తరలించి మద్దతు ధర పొందాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు.ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి అన్నారు.గురువారం నిడమనూరు మండలంలోని ఊట్కూరు,మారుపాక గ్రామాల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామాలల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ సూచనల మేరకు రైతులు తేమ, చెత్త, మట్టిలేని నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం మద్దతు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం, వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యుత్ కార్యదర్శి యడవెల్లి వల్లభ్ రెడ్డి,ముప్పారం వెంకటేశ్వరస్వామి ఆలయ చైర్మన్ యడవెల్లి విజయ్ కుమార్ ,మాజీ జెడ్పీటిసి రామేశ్వరి మట్టారెడ్డి, ఉట్కూరు మాజీ సర్పంచ్ విజయ్, మాజీ సర్పంచ్ నర్సింగ్ కృష్ణయ్య, ముంగి శివమారయ్య,కేశబోయిన జినయ్యగౌడ్,మేరెడ్డి వెంకట్ రెడ్డి,మేరెడ్డి వెంకట్ రాంరెడ్డి,మేరెడ్డీ వెంకట్ రాహుల్,ఊట్కూరు, మారుపాక,సోమవారిగూడెం గ్రామాల పార్టీ అధ్యక్షులు చర్కశంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేరెడ్డి ధర్మా రెడ్డి, జైపాల్ రెడ్డి ,మేరెడ్డి వెంకటరమణ, మొగులయ్య,బొడ్డు సావిత్రి,నాగమ్మ, కవిత, లక్ష్మి,సిసి వెంకటమ్మ,సీఆర్ పి రేణుక,వివోఏ చిత్రం శంకరయ్య, చిత్రం జీవన్ రావు,వెంకటేశ్వర్లు,వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, గ్రామస్థులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు ,పాల్గొన్నారు.

# విప్లవ చైతన్య మూర్తి... దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలి

**- యాదవ ఉద్యోగుల సంఘం నాయకులు**



**మిర్యాలగూడ,ఏప్రిల్ 03,( ప్రజాజ్యోతి ):** విప్లవ చైతన్య మూర్తి దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో సమస్యలపై పోరాడాల న్నారుయాదవసంఘం ,యాదవ ఉద్యోగ సంఘం నాయకులు. తెలంగాణ సాయుధ పోరాట వీరుడుదొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా గురువారం స్థానిక యాదవ సంఘ భవనం లో యాదవ సంఘం, యాదవ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా యాదవ ఉద్యోగుల సంఘం మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు గుడిపాటి కోటయ్య యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు కట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఆనాటి దొరలకు, దేశముఖ్ లకు వ్యతిరేకం గా పోరాటం చేసి విప్లవ తెలంగాణా సాయుధ పోరాటంలో తొలి అమరుడు అయిన దొడ్డి కొమురయ్యను స్ఫూర్తిగా తీసుకొని నేడు సామాజి కంగా దోపిడీకి గురవు తున్న అణగారిన వర్గాల ప్రజల కోసం, వారి అభి వృద్ధి కోసం నిరంతరం ప్రయత్నం చేయాలని అలా చేసినప్పుడే దొడ్డి కొమరయ్య ఆశయాలు సాధించినట్లు అవుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి దారం మల్లేష్ యాదవ్, డొంకల వెంకటేశ్వర్లు, జానపాటి శ్రీనివాస్, యాదవ యువజన సంఘం నాయకులు గంగుల బిక్షం, బచ్చన బోయిన మహేష్,సిర బోయిన శ్రీకాంత్ తది తరులు పాల్గొన్నారు.

# మానవసేవయే.. మాధవసేవ

**- చండూరు సిఐ ఆదిరెడ్డి ఎస్సై వెంకన్న గౌడ్**

**- ఏ ఆసరా లేని నిరుపేదలను ఆదుకోవడమే గాంధీజీ ఫౌండేషన్ ఆశయం**



**చండూరు ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి)** చండూరులో రెండు సంవత్సరములు వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గత సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం గురువారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 16వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా సి.ఐ. ఆదిరెడ్డి, ఎస్సై వెంకన్న గౌడ్ లు హాజరై, వారు మాట్లాడుతూ నాలుగు పైసలు సంపాదిస్తే అయినవారిని మర్చిపోతున్న నేటి రోజుల్లో తన కండ్ల ముందు పేదరికంతో అల్లాడుతున్న వారికి ఆసరాగా ఉండాలన్న ధ్యేయంతో డాక్టర్ కోడి శ్రీనివాసులు స్థాపించిన గాంధీజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని అన్నారు. మానవసేవయే మాధవ సేవ అని నిరుపేదలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లు అని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ ఇంకా ఎక్కువ మందికి సేవ చేసే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని, రాబోయే రోజుల్లో ఈ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవలు పేద ప్రజలకు అందాలని ఆశించారు. కోడి శ్రీనివాసులును ఆదర్శంగా తీసుకొని సమాజంలో మరికొంతమంది ముందుకు వచ్చి నిరుపేదలను ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ

**- 1014 మంది లబ్ధిదారులకు పట్టాలు అందజేత**

**- మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి**




**హాలియా,ఏప్రిల్3(ప్రజా జ్యోతి) :** కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు చెందిన బ్యాంకు రుణాలను ప్రభుత్వమే చెల్లించినట్లు మాజీ సెల్పీ నేత కుందూరు జానారెడ్డి తెలిపారు. అనుముల గ్రామంలో గురువారం సుమారు 1014 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రుణ విముక్తి కల్పించి ఇండ్ల హక్కు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల్లో ఇందిరమ్మ ఇండ్లతో పాటు వివిధ పథకాలలో మంజూరైన ఇండ్ల రుణాలను బ్యాంకులకు తమ ప్రభుత్వం రుణాలను చెల్లించి వాటి నుండి లబ్ధిదారులకు విముక్తులను చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమం గత ఆరు నెలల క్రితమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పూర్తిచేసినప్పటికీ సమయాభావం కారణంగా పత్రాలను అందజేయడంలో ఆలస్యమైందన్నారు.ఇక మీదట ఇకమీదట ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నేరుగా అందజేస్తామన్నారు.అనుముల మండల వ్యాప్తంగా సుమారు 3500 మంది లబ్ధిదారులకు రుణ విముక్తి కలగనుందని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమ హక్కు పత్రాలను పొంది తమ ఆర్థిక అవసరాలకు బ్యాంకుల నుండి రుణాలను పొందవచ్చని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుపేదల ఆర్థిక అవసరాలను తీర్చలేకపోయారని అన్నారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతాయని చెప్పారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మాజి జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,చింతల చంద్రారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, వెంపటి శ్రీనివాస్,తక్కెళ్ళపల్లి సైదులు,గౌని రాజా రమేష్ యాదవ్,మజాహర్ మొహినుద్దీన్, చేరుపల్లి ముత్యాలు,నేర్మటి వెంకటరెడ్డి,పాండు నాయక్, ఎడవల్లి రంజిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలోని ప్రధాన సమస్యలు పరిష్కరించండి

**- చైర్మన్ తిరుపతమ్మ సుదీర్.**




**నడిగూడెం ,ఏప్రిల్ 03 ,ప్రజా జ్యోతి:** నడిగూడెం మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ వద్ద గల చౌదరి చెరువు అలుగు ద్వారా సారంగేశ్వర చెరువుకు వెళ్ళు ప్రధాన కాలువ పూడికతీకితతో పాటు నీరు సాపిగా వెళ్లేటట్టు సిమెంట్ కాంక్రీట్ తో శాశ్వత పరిష్కారం చేసి వరద నుండి గ్రామాన్ని కాపాడాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లను కోరారు.గురువారం హైదరాబాద్ జల సౌధలో ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖలపై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మండలంలోని గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించి, మండలాన్ని అభివృద్ధి పరచాలని ఉత్తమ్ దంపతులను కోరారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు,బస్టాండ్ చెరువు అలుగు పోసినప్పుడు నీరు వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని, ప్రధాన కాల్వ పూడిపోవడంతో వరద నీరు ఎస్సీ కాలనీ, బీసీ కాలనీతో పాటు గ్రామం సగభాగం నీటిలో మునిగిపోతుందని, రాకపోకలకు అంతరాయం కలుగుతుందని, దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని వారికి వివరించారు. వాగు కాల్వ పూడికతీత తీసి అవసరమైన చోట్ల కల్వర్టు లు నిర్మించి శాశ్వత పరిష్కారం చూపాలని మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని కోరగా వారు వేంటనే స్పందించి సమస్యను పరిస్కరం చూపాలని, ఎస్టిమేషన్ వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దీంతోపాటు మండలంలోని పలు సమస్యలను పరిష్కరించాలని విన్నవించాం ు.వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్న శ్రీకాంత్ ఉన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు




**భువనగిరి,ఏప్రిల్ 3 (ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ప్రస్తుత,20వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్, కాబోయే కౌన్సిలర్ జగన్ జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మైనారిటీ జర్నలిస్ట్ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఎండీ ఇస్తియాక్ అహ్మద్,ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ కల్మషం లేని నాయకులు జగన్ ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతోసదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.అలాగే రాబోయే రోజుల్లో కూడా వార్డు సభ్యులకు తమ పూర్తి సహకారం అందించాలని కోరారు.ఈ జన్మదిన వేడుకల్లో బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి పట్టణ యూత్ వింగ్ లీడర్ సయ్యద్ ఆమెర్,20వ వార్డు ఓటర్లు ఎస్డి ఆదిల్,ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో పూజలు, అన్నదానం

**కోదాడ టౌన్, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి):** కోదాడ మండలంలో నల్లబండగూడెం గ్రామంలోని సాయిబాబా మందిరంలో గురువారం సందర్భంగా పూజలు, అన్నదానం నిర్వహించారు. దాత ముంగి నరేష్ రజియా కుమారులు రిచిత్ లక్కీ మత త్య్య రామ నర్సమ్మ వీరబాబు ఉపేంద్ర సాయి గోపీ నరేందర్ కుటుంబ సభ్యులంతా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నల్లపాటి నర్సింహారావు, రంగారావు ఆదినారాయణ పూర్ణంపూజారి సాయి శర్మ, శరభేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# పలు గ్రామాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం




**చిట్యాల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలంలో వట్టిమర్తి, వణిపాకల,ఉరుమడ్ల,నేరడ ఎలికట్టే,వేంబాయి,తాళ్ల వెల్లంల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదవాడికి సన్న బియ్యం అందుబాటులోకి తీసుకొచ్చి చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుందని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,వడ్డేపల్లి లక్ష్మయ్య,సాగర్ల నరేష్,అద్దేల లింగారెడ్డి,నరసింహ,బట్టు ఐలేష్,కొమరయ్య,ఏళ్ల వెంకటరెడ్డి, మహిపాల్ రెడ్డి,కోనేటి యాదగిరి పల్లపు బుద్ధుడు,దుబ్బాక వెంకటరెడ్డి,వర్కల గాలిబు,గుత్తా యాదగిరి రెడ్డి,ఉయ్యాల శివ,కొండ వెంకన్న,ఉయ్యాల సత్తయ్య,పెరిక శంకరయ్య,చికిలంమెట్ల సైదులు, ఆద్దెల నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులతో ఉద్యమం ఆగదు.



**నడిగూడెం, ఏప్రిల్ 03 ,ప్రజా జ్యోతి:** ముందస్తు అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వం యూనివర్సిటీ భూముల అమ్మకాలను నిరసిస్తూ హైదరాబాదులో జరుగు నిరసనలకు వెళ్లకుండా సిపిఎం నాయకులను నడిగూడెం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందని,ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ వ్యాప్తంగా ఖండించాలని అరెస్ట్ అయిన సందర్భంగా పోలీస్ స్టేషన్ లో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు. సిపిఎం నాయకులు ముందస్తు ఆస్తులకు ఎన్నడు భయపడరని సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూములను రక్షించేందుకు పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అరెస్టు అయిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ కోరట్ల శ్రీనివాస్ ఉన్నారు.

# వెలిమినేడు లో ఘనంగా సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి



**చిట్యాల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో బుధవారం నాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కౌడన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు నాతి వెంకటరామయ్య గౌడ్,నాతి శ్రీను గౌడ్,అంతటి సత్తయ్య గౌడ్, అంతటి శ్రీనివాస్ గౌడ్,నాతి శ్రీనివాస్ గౌడ్,నాతి గోపాల్ గౌడ్,నాతి స్వామి గౌడ్, నాతి విజయ్ గౌడ్ పోలగోని విజయ్ గౌడ్, అంతటి నరేష్ గౌడ్, పోలగోని శివ గౌడ్ అంతటి సురేష్ గౌడ్ యువజన సంఘం నాయకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## చిట్యాల మండలం లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభం



**చిట్యాల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)** చిట్యాల మండలం వెలిమినేడు, ఆరెగూడెం,చిన్న కాపర్తి, బోయగుబ్బ,పిట్టంపల్లి,బొంగోని చెరువు,పెరెపల్లి, గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము ఎన్నికల మేనిఫెస్టోలో ఏర్పాటుచేసిన ప్రతి పథకమును ఒకదాని తర్వాత ఒకటి పూర్తిచేస్తూ పేద ప్రజల అభ్యున్నతికి పాల్పడుతుందని అన్నారు ముఖ్యంగా ఈరోజు ధనికుడు తినే సన్నబియాన్ని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి చైర్మన్ కాటం వెంకన్న, బొంతల అంజిరెడ్డి,దేశ బోయిన మల్లమ్మ,అంతటి పారిజాత నరసింహ గౌడ్, నాగంపల్లి కిషోర్, ఆవుల సుందర్ యాదవ్,సామిడి మోహన్ రెడ్డి కంద్దాటి మహేందర్ రెడ్డి కామెడీ సాయి కృష్ణ,అంతటి వెంకటేష్ గౌడ్,బూరుగు సత్తయ్య,

## డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు ముందస్తు అరెస్ట్



**చిట్యాల ఏప్రిల్ 03(ప్రజా జ్యోతి)** సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని బుల్డోజర్లు వెనక్కి తీసుకోవాలని విద్యార్థి నాయకులకు పై అక్రమ కేసులు ఎత్తివేయాలని విద్యార్థి సంఘాలు చలో సెక్రటేరియట్ పిలుపునివ్వగా చిట్యాల మండలంలోని డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తు అక్రమ అరెస్టు చేసిన పోలీసులు అరెస్ట్ అయిన నాయకులు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డివైఎఫ్ఐ చిట్యాల మండల అధ్యక్షులు పంది నరేష్,ఎస్ఎఫ్ఐ చిట్యాల మండలం ఉపాధ్యక్షులు గోలి సాయికిరణ్ ఉన్నారు.

## రేవల్లిలో వైభవంగా రథోత్సవం బ్రహ్మోత్సవాలు



**నాంపల్లి,ఏప్రిల్,03(ప్రజాజ్యోతి):**మండలంలోని రేవల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి జయంతి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం స్వామివారి జాతర రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి భక్తులు ఉపవాస దీక్షలతో భక్తి శ్రద్ధలతో ఆలయ పూజారి పాల సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో హోమ యజ్ఞాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వాదాలు పొందారు. స్వామి వారికి కట్న కానుకలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. చిన్నలు,పెద్దల రథోత్సవాన్ని ఇరువైపుల తాడుతో ఆనందంగా లాగారు. మహిళలు కోలాటం ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. బంధువులతో ప్రతి ఇంట సందడి నెలకొంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్ష సమావేశం

### - సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి

**నాంపల్లి,ఏప్రిల్,03(ప్రజా జ్యోతి):**మండల కేంద్రంలో సహకార సంఘం కార్యాలయంలో గురువారం నాంపల్లి సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి అధ్యక్షతన వరి ధాన్యం కొనుగోలు మరియు కొనుగోలు సెంటర్ లపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సీజన్లో వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని, నాంపల్లి మండల రైతులకు సూచించడం జరిగింది. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వం ఇచ్చే బోనస్ పొందాలన్నారు. అదేవిధంగా త్వరలో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కావున రైతులకు, సోదరులు వరి ధాన్యం తాలు, మట్టి పెల్లలు లేకుండా పొలాల వద్దనే వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని రావాలని సూచించారు. రైతులు మధ్యవర్తులను, దళారులను నమ్మి మోసపోవద్దని,



సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, అగ్రికల్చర్ ఆఫీసర్ శివకుమార్, వైస్ చైర్మన్ సత్తయ్య, సంఘ సీఈఓ నితీష్ మరియు పాలకవర్గ సభ్యులందరూ ఆదిరెడ్డి, సతీష్ , కావూరియా, వెంకటరెడ్డి, రాంబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.

# పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ అమలు చేయాలి- గుంటికగూడెం మాజీ సర్పంచ్ అక్కి శ్రీనివాస్



**నిడమనూరు,ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):** పారదర్శకంగా సన్న బియ్యం పంపిణీ విజయవంతంగా అమలు చేయాలని గుంటికగూడెం మాజీ సర్పంచ్ అక్కి శ్రీనివాస్ అన్నారు. గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని గుంటుకగూడెం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని గుంటికగూడెం మాజీ సర్పంచ్ అక్కి శ్రీనివాస్ ప్రారంభించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంతో ప్రజలకు ఆకలి బాధ తీరిపోతుంది తెలియజేశారు. ఈ పథకం నిరుపేదలకు ఒక వరం లాగా ఉందని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు .ఇంటికి మరో పెద్ద కొడుకుగా రేవంత్ రెడ్డి ప్రజల ఆకలి తిరుస్తున్నాడని పేర్కొన్నారు. ఈ పథకం సంతోషంగా ఉందని ప్రజలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ డీలర్ గుంటుకగూడెం మాజీ సర్పంచ్ అక్కి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోహిత్ రెడ్డి , రాజేందర్ రెడ్డి ,అక్కి నారాయణ ,అక్కి లక్ష్మయ్య ,కిసర నర్సింహారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు తరి నర్సింహా , గ్రామశాఖ ఉపాధ్యక్షులుకంబంపాటి కోటేష్ , కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు కురుపాటి మహేష్,పొతేపాక కృష్ణ, కురుపాటి ప్రభాకర్, కురుపాటి శ్రీను,గణపతి దశరథ, గద్దల వినోద్,నడ్డి లక్ష్మయ్య,తదితరులు,పాల్గొన్నారు.

# కన్నుల పండువగా ధ్వజస్తంభ ప్రతిష్ట...!



**హాలియా,ఏప్రిల్3(ప్రజా జ్యోతి) :** హాలియా మున్సిపాలిటీ పరిధిలోని అనుముల గ్రామంలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం వేదమంత్రోత్సవాల మధ్య కన్నుల పండువగా జరిగింది. గురువారం అనుముల గ్రామంలో శ్రీ సీతారామస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ట పురస్కరించుకొని భక్తులు పెద్ద ఎత్తున రామాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం ధ్వజస్తంభ ప్రతిష్టను వైభవంగా నిర్వహించారు. జానారెడ్డి దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి మాట్లాడుతూ రాముడు దుష్టశక్తులను అణిచివేసి మానవాళికి ఆదర్శంగా నిలిచాడన్నారు. అనుముల రామాలయం ఖర్చులను తమ వారసత్వం ఉన్నంతవరకు తామే చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు దైవభక్తి కలిగి ఉండాలని దానివలన మనిషి సన్మార్గంలో నడుస్తాడని తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, మార్కెట్ చైర్మన్,చింతల చంద్రారెడ్డి,మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,చేకూరి కిరణ్,పిల్లి ఆంజనేయులు,తక్కెళ్ళపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి యువ మోర్చా సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం

**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి)** బీజేవైఎం జిల్లా కమిటి పిలుపు మేరకు భారతీయ జనత యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం రోజున తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీకి వ్యతిరేకంగా భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బడుగు శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడంలో విఫలం అయిందని అలాగే హైదరాబాద్ లో హెచ్సీయూ భూములు అమ్మడం దారుణమైన చర్యగా భావిస్తున్నామ అన్నారు. అలాగే కేంద్రం ఇస్తున్న సన్న బియ్యం పథకం రాష్ట్రంలో ప్రతి రేషన్ డీలర్ షాప్ దగ్గర ప్రధాని మోడీ ఫోటో పెట్టాలి అని డిమాండ్ చేస్తూన్నాము. లేకుంటే మేమే ప్రతి రేషన్ షాప్ దగ్గర మోడీ ఫోటో పెడుతాం అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసెబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి చేనేత సెల్ జిల్లా కన్వీనర్ గంజి బస్వాలింగం ఓబీసీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పల్లెకడి బస్వయ్య, బూత్ అధ్యక్షుడు లింగా స్వామి ఎర్రవొలు స్వామి కేసరం కృష్ణ రెడ్డి ధోర్నల సతీష్ చిలువురు నరేందర్ ముటపురం రవి భారత్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**- 16లక్షల రూపాయల విలువచేసే 42 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ**

**- ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**







**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 03 (ప్రజాజ్యోతి)** పేద ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ ఒకటో తారీఖున హుజూర్నగర్లో సీఎం రేవంత్ రెడ్డి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఇది దేశంలోనే మొదటిసారిగా తెలంగాణలోనే సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం ఇది చారిత్రాత్మక నిర్ణయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సన్న బియ్యం పంపిణి చేయడం జరిగింది. అలాగే పోచంపల్లికి చెందిన 16లక్షల రూపాయల విలువచేసే 42 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ సన్నబియ్యం పంపిణీ చేయడం ఆనందంగా ఉందని భూదాన్ పోచంపల్లి మున్సిపల్ పరిధిలో మొత్తం 13 వేల కుటుంబాలకు లబ్ధి చేకూర్తుంది అని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అలాగే మహిళల కోసం ఫ్రీ బస్సు,ఉచిత కరెంటు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మొదలైన పథకాలన్నీ మహిళల కోసమే ఈ ప్రభుత్వం చేపట్టిందని కొనియాడారు. ఈ నెలలో రేషన్ కార్డులు, రాజీవ్ యువ వికాసం,తదితర పథకాల ద్వారా ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందని, మన రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న గాని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తు ప్రజలందరికీ ఉపయోగపడే పథకాలను తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళు తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక. మల్లేష్ యాదవ్ తడక వెంకటేష్ పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్ జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి మర్రి నర్సింహా రెడ్డి పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ సామ మోహన్ రెడ్డి ఏర్పుల శ్రీనివాస్ ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ నాయకులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిడమనూరు ఎంపిడివో గా భువనగిరి రమేష్ బాధ్యతలు స్వీకరణ



**నిడమనూరు,ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):**నిడమనూరు మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా భువనగిరి రమేష్ గురువారం బాధ్యతలు చేపట్టారు. నిడమనూరు మండల నూతన మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా భువనగిరి రమేష్ ను నియమిస్తూ నల్లగొండ జిల్లాపరిషత్ అధికారి ఉత్తర్వులు జారీ చేయడ ంతో ఆయన నిడమనూరు మండలానికి నూతన మండల పరిషత్ అధికారిగా భువనగిరి రమేష్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఈసందర్భ ంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి భువనగిరి రమేష్ మాట్లాడుతూ వేసవి కాలంలో మండలంలోని అన్ని గ్రామాల్లో త్రాగునీటి సమస్యలను పరిష్కరించే ందుకు కృషి చేస్తామన్నారు.అదేవిధంగా మండలంలోని ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి లబ్దిదారుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.అనంతరం మండల పంచాయితీ సెక్రటరీ లు ఎంపిడివో రమేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ ,లింగయ్య,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,తదితరులు, పాల్గొన్నారు.

**కుందూరు లక్ష్మారెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి,మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ..**



**నిడమనూరు,ఏప్రిల్ 03(ప్రజాజ్యోతి):**నిడమనూరు మండల కేంద్రానికి చెందిన సీనియర్ నాయకులు కుందూరు లక్ష్మారెడ్డి ఇటీవలే పరమపదించారు. కాగా గురువారం ఆయన దశదినకర్మ గ్రామంలో కుటుంబ సభ్యులు నిర్వహించారు.. ఈ దశదినకర్మకు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి,మిర్యాల గూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలు వుంచి నివాళులు అర్పించారు.ఈ దశదినకర ్మలో దుర్గంపూడి నారాయణరెడ్డి, కుందూరు వీర కోటిరెడ్డి, ఆంగోతు హతి రామ్ నాయక్, ఉన్నం చిన్న వీరయ్య, మెరుగు మధు,ఉన్నం ఈశ్వర్ ప్రసాద్, మేరెడ్డి వెంకటరమణ, పగిల్ల శివ, వీరేశం, ఓబుల్ రెడ్డి, శివనాథ్ రెడ్డి,వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి , కుటుంబ సభ్యులు ,తదితరులు, పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన పిఎసిఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి



**అడ్డగూడూర్ ఏప్రిల్ 03 (ప్రజా జ్యోతి)** అడ్డగూడూరు మండలం జానకిపురం, చిన్న పడిశాల, గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువ ంటి సన్న బియ్యం పథకాన్నిఅడ్డగూడూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు కొప్పుల నిరంజన్ రెడ్డి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఆర్థిక భరోసాన్ని కల్పిస్తూ రేషన్ షాప్ ద్వారా ప్రతి ఒక్క వ్యక్తికి ఆరు కిలోల సన్నబియ్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో పాటుగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ గత ప్రభుత్వం యొక్క నిరంకుశ పాలనను అంతం చేసిందని అన్నారు. సంక్షేమ పథకాలు పేదలకే దక్కాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆశిస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో అడ్డగూడూర్ డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ మరియు ఆర్ ఐ ఉపేందర్,జానకిపురం గ్రామ శాఖ అధ్యక్షులు ననుబోతు సమ్మయ్య, మాజీ సర్పంచ్ లు, మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### చెరువు మట్టినీ ప్రజల నోట్లో కొట్టి...

# కోట్లు ఘడిస్తున్న ఇటుక బట్టీలు



**రెండు రోజులుగా చెరువులో అక్రమ తవ్వకాలు**

**తరలిపోయిన సుమారు 300 ట్రిప్పుల మట్టి**

**మండల వ్యాప్తంగా కొన్నేళ్లుగా ఇదే తంతు**

**అటువైపు కన్నీటి చూడని కార్యదర్శి**

**పట్టించుకోని అధికారులు**

**తుంగతుర్తి, ఏప్రిల్ 3, (ప్రజా జ్యోతి):** రాజకీయ నాయకుల ప్రోత్బలం.. మామూలుగా అలవాటు పడిన అధికారులు అలసత్వం పర్యవేక్షణ లోపం కారణంగా లక్షలాది రూపాయల విలువ చేసే చెరువు మట్టి అక్రమంగా ఇటుక బట్టీలకు చేరుతుంది. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మట్టి మాఫియా బరితెగించింది. ఏకంగా ఇటుక బట్టీల తయారీ కోసం ఆంధ్ర ప్రాంతానికి చెందిన వ్యక్తి కొంతమంది రాజకీయ నాయకుల సహకారంతో రాత్రికి రాత్రే గుట్టు చప్పుడు కాకుండా ట్రాక్టర్లలో గ్రామంలోని ఊర చెరువు నుండి పెద్ద ఎత్తున మట్టిని తరలించాడు. నిబంధనల ప్రకారం మట్టిని తరలించాలంటే మత్స్యశాఖతో పాటు గనుల శాఖ రెవెన్యూ శాఖల అనుమతి తీసుకోవడంతో పాటు పన్ను చెల్లించి మట్టిని తరలించాలి. ఇవేమీ లేకుండా ఇటుక బట్టీలు తయారు చేసే వ్యక్తి కొందరి జేబులు నింపి వారీ నోరును నొక్కి వేస్తున్నాడు. రాత్రి సమయంలో ఏదేచ్ఛగా దాదాపుగా 300 పైగా ట్రాక్టర్లతో నల్లమట్టిని ఇటుక బట్టీల తయారీ కోసం వినియోగిస్తుండడంతో గ్రామంలో ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ట్రాక్టర్ మట్టి సుమారు రూ.1000 నుండి రూ 2 వేల ధర పలుకుతుంది. ఈ లెక్కన రెండు రోజుల్లో సుమారు 3 నుండి 4 లక్షల విలువైన ప్రజాధనం అక్రమార్కుల పాలైంది. ఇంత పెద్ద మొత్తంలో మట్టి దోపిడీ జరుగుతుంటే గ్రామంలో ఉన్న పంచాయతీ కార్యదర్శి ఏం చేస్తున్నాడని అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ తతంగం అంతా అధికారుల కనుసన్నుల్లో జరుగుతుందని అనుమానాలు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఎక్కడో ఆంధ్ర ప్రాంతానికి చెందిన వ్యక్తి గ్రామానికి వచ్చి ఇటుక తయారీ కోసం ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా రాత్రికి రాత్రి గుట్టు చప్పుడు లేకుండా నల్లమట్టిని తరలించడంపై గ్రామంలో చర్చ నీ అంశంగా మారింది. పలు శాఖల అధికారులకు మామూళ్ళు అందుతుండటం వల్లే చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని స్థానికుల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమార్కులపై కొరడా ఝుళిపించాలని ప్రజలు కోరుతున్నారు.

